
## ఒక అడుగు ముందుకు

# రెండడుగులు వెనక్కి

- కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కి
- ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజా ఉద్యమాలు చేస్తాం
- కేంద్ర పాలనలో మతవిద్వేషాల ప్రగతి..ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం
- ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు జరుగుతున్నాయి..
- 2న జరిగే బహిరంగ సభ జయప్రదం చేయండి..మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 29:–** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న అభివృద్ధి, హామీల అమలులో ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కిలా పాలన ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేస్తామని ఆయన చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయని ఆరోపించారు. దేశంలో మత విద్వేషాలు సృష్టించి ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తుందని ఇప్పటివరకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒకటి కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదని, ధరణిలో సమస్యలు పరిష్కారం కాలేదని ధ్వజమెత్తారు. అవగాహన లేని కారణంగా పాలన గాడి తప్పుతుందని చెప్పారు. అందులో భాగంగానే ఇప్పటివరకు ఇంకా 6 మంత్రి పదవులను భర్తీ చేయలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిలో ఉన్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరిచి కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలోపే అన్ని సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలు అమలు పరచాలని కోరారు. వీటి అమలు కోసం భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. డిసెంబర్ 2న సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా మహాప్రదర్శన, బహిరంగసభ ఉంటుందని, 3, 4న బృందావన్ గార్డెన్స్ లో జిల్లా ప్రతినిధులు సమావేశం ఉంటుందని విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో ప్రజాసమస్యలపై చర్చించి బలమైన ఉద్యమాలు చేపడతామని ఆయన తెలిపారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, భవాండ్ల పాండు, రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాగేశ్వర్నాయక్, రవినాయక్, ఉన్నం వెంకటేశ్వర్లు, వేణుధర్రెడ్డి పాల్గొన్నారు.




నవభూమి నల్లగొండ అనుబంధం
30 నవంబర్,2024 శనివారం పేజీలు:2
www.epaper.navabhoomi.in


## వెంకటేశ్వరాలయం సిల్వర్ జూబ్లీ,ధనుర్మాస ఉత్సవాల

# పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ, నవభూమి, నవంబర్ 29:–** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ అలివేలు మంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు, ధనుర్మాస ఉత్సవాల కరపత్రాలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం ఆవిష్కరించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవాలలో మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు అందరూ పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు , కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని అధికారులు

- 30న రాష్ట్రవ్యాప్త ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బందు విజయవంతం చేయండి

**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 29:–**విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సైదానాయక్ అన్నారు. శుక్రవారం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ పాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డు బియ్యం, నాసిరకం కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్తో అస్వస్థకు గురవుతున్నారన్నా రు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు ఈనెల 30న జరిగే రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ ను విజయవంతం చేయాలని వారు విద్యార్థులకు పాఠశాలల యజమాన్యాలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి న్యూమన్ దామరచర్ల మిర్యాలగూడ వేములపల్లి మండలాల కార్యదర్శిలు వీరన్న, మణి నాయక్, సంపత్, గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, సిపాయి పాల్గొన్నారు



# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

### కనుల పండుగగా లక్ష పుష్పార్చన

### మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు

### లక్ష పుష్పార్చనలో పాల్గొన్న మహిళ భక్తులు









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మహా పడిపూజ లక్ష పుష్పార్చన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి సుప్రభాత సేవ నిర్మల దర్శనం మహాగణపతి హోమం అభిషేకం ముల్లార్ నైవేద్యం ఉషా పూజ కలశపూజ కార్యక్రమాలతోపాటు మహిళా భక్తులతో స్వామివారి కి లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించగా అనంతరం 18 మెట్ల మహా పడిపూజ కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు భజనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది అనంతరం భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి సాయంత్రం వేళ పల్లి వేట కార్యక్రమాన్ని నిర్వహించి హరి వరాసనంతో స్వామివారి పూజా కార్యక్రమాలు ముగించారు ఈ కార్యక్రమాల లో అయ్యప్ప భక్త సమాజం సభ్యులు రాపోలు రామచంద్ర ,భారత లవ కుమార్, యన్నం శివకుమార్, మెరుగు గోపాల్ యాదవ్, రేపాక జగన్ గుప్త,బుడిగ బాబు, గంగపురంవెంకటేష్, బొబ్బల జైపాల్ రెడ్డి, కొట్టం కరుణాకర్ రెడ్డి, బొడిగ లింగం, కీర్తి సంజీవ, దోర్నాల గణేష్, చిలువేరు బాల నరసింహ, రాపోలు శ్రీనివాస్, జితేందర్ రెడ్డి, గుండు శ్రీరాములు, ఆడపు అరవింద్, అంకం సాయి, కొంక భాను, తదితరులు ఉన్నారు.

# పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రకళ అద్భుతం

### ఇంగ్లాండ్ ఎన్జీవో బృందం

### చేనేత వస్త్రాలను పరిశీలిస్తున్న విదేశీయులు









**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి నవంబర్ 29** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో ఇంగ్లాండ్ దేశానికి చెందిన ఆరుగురు ఎన్జీవోలు పోచంపల్లి ని సందర్శించారు.హైదరాబాదులోని హోప్ ఎన్జీవో ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో భారతదేశ పర్యటనకు వచ్చిన ఇంగ్లాండ్ లోనీ నార్త్ ఎడక్షన్ ఎన్జీవో సంస్థకు చెందిన సభ్యులుబృందం ఇక్కడ సంస్కృతి సాంప్రదాయాలను అధ్యయనం చేయడానికి వచ్చారని హోప్ ఎన్జీవో ఎండి రాహుల్ లూథర్ తెలిపారు. ఈ సందర్భంగా టూరిజం పార్కులోని చేనేత మ్యూజియం, గ్రామంలోని చేనేత కార్మికుల గృహాలు, వినోబా మందిర్ లోనీ భూధాన్ ఉద్యమ చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం చేనేత వస్త్రాలను కొనుగోలు చేశారు.ల ఈ పర్యటనలో టీనా, ప్రిన్స్, డానియల్, హయాన్, లింజ తదితరులు ఉన్నారు.

# ఏ నెలకు ఆ నెల ఆసరా పెన్షన్లు ఇవ్వాలి



**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 29:-** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు, వృద్ధులకు ఇచ్చే ఆసరా పెన్షన్ ఏ నెలకు ఆ నెల ఇవ్వాలని, నవంబర్ నెల ఆఖరి వరకు అక్టోబర్ నెల పెన్షన్ అందకపోవడంతో చాలామంది వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు తీరందాసు విష్ణు శుక్రవారం ఒక ప్రకటనలో అర్గోపించారు. ఆసరా పెన్షన్ స్కీమ్ లో పేదలే, వృద్ధులే ఎక్కువ ఉన్నారని రోజూ పోస్టాఫీసుల చుట్టు తిరగలేరన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆసరా పించన్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

# బిజెపి చలో హైదరాబాద్‌కు వెళ్లకుండా బిజెపి నేతల అరెస్టు




**మిర్యాలగూడ నవభూమి, నవంబర్ 29:-** గురుకులంలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణించిన సంఘటనలతో తీవ్ర ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులున్నారని పరిష్కారం కోరుతూ బిజెపి చలో హైదరాబాద్ ముట్టడి కార్యక్రమం చేపట్టగా శుక్రవారం నలుగురు నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిని స్థానిక ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ లో ఉంచారు. శాంతియుతంగా చలో హైదరాబాద్ ముట్టడికి వెళ్లకుండా అక్రమంగా అరెస్టు చేశారని నడ్ నాయకులు ఆరోపించారు. అరెస్టు అయిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి ఎడ్ల రమేష్ కుమార్.. బిజెపిజిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి..బిజెపి టౌన్ మాజీ మండల అధ్యక్షులు దొండపాటీ వెంకటరెడ్డి లున్నారు.

# తాళిబొట్టు చూపుతున్న అర్చకులు



**వలిగొండ-నవభూమి:** వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామంలో కొలువుదీరిన వేంకటేశ్వరుడి కల్యాణ వేడుకలు వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాంచరాత్రాగమ శాస్త్రరీతిలో కల్యాణ వేడుకలను నిర్వహించారు. పచ్చని తోరణాలు, పలు విధ పుష్పాలు మిరుమిట్లు గొలిపే విద్యుత దీపాల అలంకరణలో వేదపండితుల ప్రవచనాల మధ్య కల్యాణ వేడుక సాగింది. స్వామి అమ్మవార్లను బ్రహ్మోత్సవ కల్యాణ మండపంపై అదిష్టింపజేశారు. విశ్వశాంతి కోసం జరిపిస్తున్న కల్యాణం సంప్రదాయంగా విశ్వక్సేనుడికి ఆది పూజలతో ఆరంభించారు. వరుడు వేంకటేశ్వరస్వామికి పద్మావతి తండ్రి ఆకాశరాజు పాదప్రక్షాళన చేసిన అనంతరం కల్యాణ తంతును గావించారు. కల్యాణ వేడుకలను యజ్ఞాచార్యులు, అరుణ్‌కుమార్‌చార్యులు, దేవస్థానం ప్రధానార్చకులు సంతోషకుమారాచార్యులు, యాదగిరిగుట్ట దేవస్థానం విశ్రాంత ప్రధానార్చకులు కారంపూడి నర్సింహాచార్యులు, అర్చక బృందం ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది.